ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 08.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. **ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సుమారు 33 వేల 500 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నారు.**
2. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, మార్చి 1 నుండి మార్చి 7 మధ్య గల్ఫ్ ప్రాంతం నుండి 52,000 మందికి పైగా భారతీయ పౌరులను సురక్షితంగా భారతదేశానికి తీసుకువచ్చినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MEA) తెలిపింది.
3. ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నారు.
4. ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోకి ప్రవేశించాడు.
5. ఐసీసీ పురుషుల టీ20 క్రికెట్ ప్రపంచ కప్ ఫైనల్ లో ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో కృతమసారి ఛాంపియన్ భారత్, న్యూజిలాండ్‌తో తలపడనుంది.

------------------------------

**PM DELHI PROJECTS**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలో సుమారు 33 వేల 500 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయనున్నారు. ఇందులో భాగంగా సుమారు 18 వేల 300 కోట్ల రూపాయల విలువైన ఢిల్లీ మెట్రో ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శ్రీకారం చుడతారు. ఆయన ఢిల్లీ మెట్రోలో రెండు కొత్త కారిడార్లను ప్రారంభిస్తారు. వీటిలో దాదాపు 12.3 కిలోమీటర్ల పొడవైన మజ్లిస్ పార్క్-మౌజ్‌పూర్ బాబర్‌పూర్ పింక్ లైన్ కారిడార్ సుమారు 9.9 కిలోమీటర్ల పొడవైన దీపాలి చౌక్-మజ్లిస్ పార్క్ మెజెంటా లైన్

కారిడార్ ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మోదీ ఢిల్లీ మెట్రో ఫేజ్ 5-ఏ కింద 16 కిలోమీటర్లకు పైగా పొడవున్న మూడు కొత్త కారిడార్లకు శంకుస్థాపన చేస్తారు. అలాగే జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామడేషన్ (GPRA) పునరాభివృద్ధి ప్రణాళికలో భాగంగా 15 వేల 200 కోట్ల రూపాయల విలువైన పలు ప్రాజెక్టులను ఆయన ప్రారంభించి శంకుస్థాపన చేస్తారు. జిపిఆర్ఏ కాలనీలను ఆధునీకరించడానికి  ప్రభుత్వ ఉద్యోగులు అలాగే పరిపాలనా కార్యాలయాల కోసం ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించడానికి ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా ఈ ప్రాజెక్టులు చేపడుతున్నారు. ఈ పునరాభివృద్ధి ప్రణాళిక ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల కోసం 9,350 కి పైగా ఆధునిక ఫ్లాట్లు అందుబాటులోకి వస్తాయి. దీనితో పాటు సుమారు 48 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలం కూడా ఏర్పడుతుంది, ఇది పరిపాలనా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచడమే కాకుండా ఆర్థిక వనరుల సమీకరణకు కూడా దోహదపడుతుంది.

వైమానిక అనుసంధానం కలిగిన ప్రాంతాలు వేగవంతమైన  సమగ్రమైన అభివృద్ధిని సాధిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. నిన్న కోటా-బూందీ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ శంకుస్థాపన సందర్భంగా వీడియో సందేశం ద్వారా  ప్రధానమంత్రి మాట్లాడుతూ, 2014కు ముందు భారతదేశంలో దాదాపు 70 విమానాశ్రయాలు ఉండగా, ప్రస్తుతం ఆ సంఖ్య 160 దాటిందని తెలిపారు. ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో కూడా అనేక కొత్త విమానాశ్రయాలు అభివృద్ధి చెందాయని ఆయన గుర్తుచేశారు.

**S/B – PM MODI**

విమానాశ్రయాల నిర్మాణం వల్ల సమీపంలోని చిన్న పట్టణాల్లో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం లభిస్తుందని, పర్యాటకం వృద్ధి చెందుతుందని  ఆ ప్రాంత ఆర్థిక కార్యకలాపాలు వేగవంతం అవుతాయని మోదీ అన్నారు. కోటా విమానాశ్రయం కోటా  దాని చుట్టుపక్కల ప్రాంతాలకు ప్రగతికి కొత్త ద్వారాలను తెరుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ, కోటాలో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం కావాలనే దశాబ్దాల కాలం నాటి డిమాండ్ ఇప్పుడు సాకారమవుతోందని హర్షం వ్యక్తం చేశారు. కోటా ఇప్పటికే

ప్రధాన విద్యా కేంద్రంగా (Educational Hub) గుర్తింపు పొందిందని, దీనిని పారిశ్రామిక నగరంగా కూడా తీర్చిదిద్దేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, త్వరలోనే ఇక్కడ అనేక పరిశ్రమలు ఏర్పాటవుతాయని బిర్లా పేర్కొన్నారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, ఈ విమానాశ్రయ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేస్తామని, ఆ తర్వాత వెంటనే విమాన సర్వీసులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ విమానాశ్రయ నిర్మాణానికి 1500 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**NSD**

--------------------

**RAISINA DAILOGUE CONCLUDE**

రైసినా డైలాగ్ 11వ ఎడిషన్ నిన్న న్యూఢిల్లీలో ముగిసింది. మార్చి 5న ప్రారంభమైన ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ప్రారంభోత్సవ వేదికపై ఫిన్లాండ్ అధ్యక్షుడు డాక్టర్ అలెగ్జాండర్ స్టబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అసెర్షన్, అకామడేషన్, అడ్వాన్స్‌మెంట్ అనే ఇతివృత్తంతో 2026 ఎడిషన్ సంచిక జరిగింది. ఈ మూడు రోజుల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న విధాన నిర్ణేతలు మేధావులు ఆరు ప్రధాన అంశాలపై వివిధ రూపాల్లో చర్చలు జరిపారు. విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ, దేశం ఎదుగుదల అనేది దేశం స్వంత బలంపై ఆధారపడి ఉంటుంది తప్ప, ఇతరుల తప్పులపై కాదని స్పష్టం చేశారు. రైసినా డైలాగ్ 2026లో 'హార్ట్ ఆఫ్ ద సీస్: ఫ్యూచర్ ఆఫ్ ద ఇండియన్ ఓషన్' అనే అంశంపై సీషెల్స్, మారిషస్, శ్రీలంక విదేశాంగ మంత్రులు  ఆస్ట్రేలియా మాజీ విదేశాంగ మంత్రితో కలిసి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారతదేశ వృద్ధి వల్ల హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశాలకు మేలు జరుగుతుందని, భారత్‌తో కలిసి పనిచేసే దేశాలు మరింత ప్రయోజనం పొందుతాయని డాక్టర్ జైశంకర్ వివరించారు.

**S/B –JAISHANKAR**

**NSD**

--------------------

**REV. MEA WEST ASIA**

పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు ప్రారంభమైన నేపథ్యంలో, మార్చి 1 నుండి మార్చి 7 మధ్య గల్ఫ్ ప్రాంతం నుండి 52,000 మందికి పైగా భారతీయ పౌరులను సురక్షితంగా భారతదేశానికి తీసుకువచ్చినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (MEA) తెలిపింది. వీరిలో 32,107 మంది ప్రయాణికులు భారతీయ విమానయాన సంస్థల ద్వారా రాగా, మిగిలిన వారు విదేశీ విమానయాన సంస్థల ద్వారా వచ్చినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ, పశ్చిమ ఆసియా గల్ఫ్ ప్రాంతంలోని పరిణామాలను భారత ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని, ముఖ్యంగా ప్రయాణాల మధ్యలో చిక్కుకుపోయిన లేదా స్వల్పకాలిక సందర్శనలో ఉన్న భారతీయ పౌరుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.

ఇటీవలి రోజుల్లో ఈ ప్రాంతంలో వైమానిక మార్గాలు పాక్షికంగా తెరవడం వల్ల షెడ్యూల్డ్ నాన్-షెడ్యూల్డ్ విమానాల రాకపోకలకు వీలు కలిగిందని, తద్వారా చిక్కుకుపోయిన ప్రయాణికుల తిరుగు ప్రయాణం సులభతరమైందని ఆయన చెప్పారు.

**NSD**

--------------------

**WEST ASIA UPDATE**

పశ్చిమ ఆసియాలో పోరాటం ఈ రోజుకు తొమ్మిదవ రోజుకు చేరుకుంది. అమెరికా, ఇజ్రాయెల్ ఇరాన్‌లు గల్ఫ్ ప్రాంతంలోని పలు దేశాల్లో వైమానిక దాడులు, క్షిపణి దాడులు డ్రోన్ ఆపరేషన్లను కొనసాగిస్తుండటంతో ఈ ఉద్రిక్తతలు మరింత విస్తరిస్తున్నాయి. తమ లక్ష్యాలన్నీ నెరవేరే వరకు ఇరాన్‌పై సైనిక చర్యలు కొనసాగుతాయని ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెన్యామిన్ నెతన్యాహు స్పష్టం చేశారు.

**NSD**

--------------------

**WOMEN'S DAY**

ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఈ ఏడాది "హక్కులు. న్యాయం. కార్యాచరణ. అందరు మహిళలు బాలికల కోసం" (Rights. Justice. Action.

For ALL Women and Girls) అనే ఇతివృత్తంతో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఇది మహిళల హక్కులను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని, వారికి న్యాయం అందేలా చూడటాన్ని  ప్రపంచవ్యాప్తంగా స్త్రీ పురుష సమానత్వం దిశగా చర్యలను వేగవంతం చేయడాన్ని నొక్కి చెబుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి. న్యూఢిల్లీలోని మానెక్షా సెంటర్‌లో జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో మహిళా  శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి, సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ కూడా పాల్గొంటారు. మహిళా  శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కర్తవ్య పథ్ వెంట 'శక్తి వాక్' పేరుతో మహిళల నేతృత్వంలో ఒక పాదయాత్రను నిర్వహిస్తోంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా మహిళలకు శుభాకాంక్షలు  తెలియజేశారు.

**NSD**

--------------------

**NT.  BADMINTON**

ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో లక్ష్య సేన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లోకి ప్రవేశించాడు. బర్మింగ్‌హామ్‌లో ఈ సాయంత్రం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో ప్రపంచ 12వ ర్యాంకర్ లక్ష్య సేన్, కెనడాకు చెందిన విక్టర్ లాయ్‌ను 21-16, 18-21, 21-15 తేడాతో ఓడించాడు. ఈ మ్యాచ్‌లో గెలిస్తే లక్ష్య సేన్ చరిత్ర సృష్టించనున్నాడు. భారత్ నుండి ఇప్పటివరకు ప్రకాష్ పదుకొనే (1980)  పుల్లెల గోపీచంద్ (2001) మాత్రమే ఆల్ ఇంగ్లాండ్ టైటిల్‌ను గెలుచుకున్నారు.

**NSD**

--------------------

**T20 WORLD CUP**

ఐసీసీ పురుషుల టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా, ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరిగే తుది పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. రికార్డు స్థాయిలో

మూడవసారి టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్న భారత జట్టుకు ఇది నాలుగవ టీ20 ప్రపంచ కప్ ఫైనల్ కావడం విశేషం.

**NSD**

--------------------

**PM DELHI PROJECTS**

Prime Minister Narendra Modi will inaugurate and lay the foundation stone of multiple development projects worth around 33 thousand 500 crore rupees in New Delhi today. Mr Modi will inaugurate and lay the foundation stone of Delhi metro projects worth about 18 thousand 300 crore rupees. He will inaugurate two new corridors of the Delhi Metro. These include the Majlis Park-Maujpur Babarpur Pink Line corridor of around 12.3 kilometres and the Deepali Chowk-Majlis Park Magenta Line corridor of around 9.9 kilometres. The new connectivity will benefit several areas of Delhi including Burari, Jagatpur-Wazirabad, Khajuri Khas, Bhajanpura, Yamuna Vihar, Madhuban Chowk, Haiderpur Badli Mor, Bhalaswa, Majlis Park among others. ***On the occasion, Prime Minister Modi will also lay the foundation stone for three new corridors under Phase five-A of the Delhi Metro, covering a route length of over 16 kilometres. The three new corridors are R.K. Ashram Marg to Indraprastha, Aerocity to Indira Gandhi Airport Terminal-1, and Tughlakabad to Kalindi Kunj. He will also inaugurate and lay the foundation stone of multiple projects worth 15 thousand 200 crore rupees under the General Pool Residential Accommodation (GPRA) Redevelopment Plan. Spread across key locations such as Sarojini Nagar, Netaji Nagar, Kasturba Nagar and Sriniwaspuri, these projects are part of the Government's ambitious programme to modernize GPRA colonies and create world-class infrastructure for Government employees and administrative offices. The redevelopment plan will provide more than 9,350 modern flats for government employees along with the creation of approximately 48 lakh square feet of office space, which will significantly enhance administrative efficiency while also generating monetization potential.***

**RAISINA DAILOGUE CONCLUDE:** The 11th edition of the Raisina

Dialogue concluded in New Delhi yesterday. The three day event which began on 5th of March was inaugurated by Prime Minister Narendra Modi. President of Finland, Dr. Alexander Stubb joined the inaugural session as the Chief Guest. The theme of the 2026 edition was "Saṁskāra - Assertion, Accommodation, Advancement”. Over the course of three days, decision makers and thought leaders of the world engaged with each other across conversations in various formats, over six thematic pillars. These pillars included Contested Frontiers: Power, Polarity, and Periphery, Repairing the Commons: New Groups, New Guardians, New Avenues and Trade in the Time of Tariffs: Recovery, Resilience, and Reinvention. On the last day of the dialogue, External Affairs Minister Dr S Jaishankar said that the rise of the country will be determined by India and its strength, not by the mistakes of others. He made these remarks at Raisina Dialogue 2026, while speaking alongside with his Seychelles, Mauritius and Sri Lankan counterpart and Former Foreign Minister of Australia on the theme of ‘Heart of the Seas: Future of the Indian Ocean’. He added that the direction of country's rise is very clear and unstoppable. Dr Jaishankar noted that the countries of the Indian Ocean stand to benefit with the growth of India and those countries working with India will get more benefits. Participating in a session titled Inadvertent Coalitions Shaping Global Order in the evening, Foreign Secretary Vikram Misri stressed on the need for a reform of global developmental financing policy.

**REV. MEA WEST ASIA:** Ministry of External Affairs (MEA) has said that more than 52,000 Indian nationals have been safely brought back from the Gulf region to India between March 1 and March 7, following the outbreak of war in West Asia. The MEA said that of these, 32,107 passengers travelled on Indian carriers, while the rest were flown by foreign airlines. MEA Spokesperson Randhir Jaiswal said that the Government of India has been continuously monitoring developments in West Asia and the Gulf region, with particular emphasis on the welfare of Indian nationals stranded in transit or during short-duration visits. He said that the partial opening of airspace across the region in recent days has enabled both scheduled and non-scheduled flights to operate, thereby facilitating the return of stranded passengers. MEA Spokesperson said, more flights are planned in the coming days to ensure that those still awaiting evacuation can return home safely. Mr Jaiswal added that all Indian nationals in the region have been advised to follow the guidelines of local authorities and

the advisories issued by the Indian Embassy or Consulate in their respective locations. He pointed out that each of India's missions in the affected countries has already issued detailed advisories and set up 24/7 helplines to address concerns arising from the ongoing situation. The MEA has also established a dedicated Special Control Room in New Delhi to monitor developments and respond to queries from those affected and their families. Mr Jaiswal advised Indian nationals in countries where commercial flight operations remain unavailable to contact the concerned Embassy or Consulate directly for information and guidance on the nearest available flight options.

**WEST ASIA UPDATE:** The conflict in West Asia has entered nighth day today, expanding across several countries in the Gulf region as the United States, Israel and Iran continue airstrikes, missile attacks and drone operations in the region. Israeli Prime Minister Benjamin Netanyahu has said that Israel will continue its military actions against Iran until all its objectives are achieved. In a video message shared on social media, he praised the Israeli pilots, soldiers, security forces and citizens for their courage during the ongoing conflict. Netanyahu said Israel is in the middle of a critical campaign for its existence and that the country will keep acting with strength and determination against its enemies. He added that Israel's success would remove the nuclear threat to the world and could also lead to peace between Israel and Iran while expanding the circle of peace in the region. Meanwhile, the Israel Defense Forces said it carried out strikes on two major ballistic missile production sites in Parchin and Shahrud. According to the military, the targets included facilities producing explosive materials for missile warheads, raw materials for missile engines, a missile engine mixing and casting facility, and a complex used for research, development and production of advanced cruise missiles. Reports also said Israeli airstrikes targeted oil storage facilities in Tehran.

Iran's Islamic Revolutionary Guard Corps claimed that it struck the Haifa Oil Refinery with Kheibarshekan missiles. The group Hezbollah also said it launched missiles at the Haifa naval base and fired rockets toward Kiryat Shmona. Authorities in Dubai confirmed that a Pakistani driver died in the Al Barsha area after debris from an aerial interception fell on a vehicle, while a minor incident also occurred on a tower facade in Dubai Marina without causing injuries. Earlier, Iranian President Masoud Pezeshkian said neighbouring countries would no longer be targeted unless

attacks originate from their territory and apologised for recent strikes. He said they happened due to miscommunication within the ranks. He also rejected the demand from the United States for unconditional surrender. Iran's UN ambassador Amir Saeid Iravani said that 1,332 Iranian civilians, including women and children, have been killed in US-Israeli airstrikes and accused both countries of deliberately targeting civilians and infrastructure, adding that Iran will continue to exercise its right to self-defence. The United States Central Command said US forces have carried out more than 3,000 strikes on targets inside Iran during the first week of Operation Epic Fury. US President Donald Trump ruled out any deal with Iran and called for its unconditional surrender, while also approving a 151-million-dollar arms sale to Israel. Reports also said Iran destroyed a key radar component of the Terminal High Altitude Area Defense at Muwaffaq Salti Air Base. In Lebanon, the health ministry said Israeli airstrikes in the town of Nabi Chit killed 41 people and injured 40 others. Meanwhile, Russian President Vladimir Putin held a phone conversation with the Iranian president, expressed condolences over the deaths of Iranian leaders and civilians, and called for an immediate end to hostilities while urging a diplomatic solution. Amid the escalating conflict, President Donald Trump along with several senior officials joined grieving families at Dover Air Force Base for the dignified transfer of six US soldiers killed in the war in the Middle East. Trump said it was a very sad day and that he was glad the nation paid its respects to the fallen soldiers and their families.

**WOMEN'S DAY:** International Women's Day is being observed today. The theme this year is "Rights. Justice. Action. For ALL Women and Girls." It highlights the need to strengthen women's rights, ensuring access to justice and accelerating action towards gender equality worldwide. To mark the occasion, various programmers are being organized across the country. In New Delhi, President Droupadi Murmu will join International Women's Day celebrations at Manekshaw Centre. Minister for Women and Child Development Annpurna Devi, and the Minister of State Savitri Thakur will also be present at the event. Further, the Ministry of Women and Child Development is also organising a women-led walk titled Shakti Walk along Kartavya Path. In the Shakti Walk, women Participants from diverse fields will walk together, highlighting the central role women play in shaping a progressive and inclusive India. ***International Women's Day is observed to recognize women for their achievements across***

***national, ethnic, linguistic, cultural, economic, or political boundaries. The day calls for equal rights and opportunities for all. Recognized by the United Nations in 1977, the day has become a global moment to push for progress on gender equality. The central government has been actively working towards women's empowerment and gender equality through various policies, schemes, and legislative measures. India has undertaken several initiatives to ensure that girls have equal access to quality education from primary schooling to higher education. This year, the day is being marked by a global campaign theme,'Give to Gain', that highlights the power of collective support in advancing gender equality. It encourages individuals, organisations and communities to contribute time, resources, mentorship and opportunities that help women grow and succeed.***

**PREZ-WOMEN'S DAY:** President Droupadi Murmu has extended greetings and best wishes to all citizens of the country, especially to women on the occasion of International Women's Day. In her message, the President said that Women are the foundation of the society and nation and educated, self-reliant, and empowered women can strongly contribute to a prosperous and progressive nation. President Murmu added that women have demonstrated their talent and hard work in various fields including education, science, sports, art and defence. The President highlighted that today young women are shaping the dreams of a new India. President Murmu urged every citizen to come together to work towards a society where women have equal opportunities and can move forward and achieve success on the basis of their capabilities. The President wished a bright future for all women.

**NT. BADMINTON:** In All England Open Badminton Championships, Lakshya Sen has entered Men's Singles Final. World number 12 Lakshya defeated Canada's Victor Lai in the semifinal match 21-16, 18-21, 21-15 in Birmingham this evening. Lakshya had defeated China's Li Shifeng 21-13, 21-16 in the quarterfinal match last night. Sen, the 24-year old from Almora will now chase history when he takes on world No. 11 Lin Chun-yi of Chinese Taipei in the summit clash tomorrow. Prakash Padukone (1980) and Pullela Gopichand (2001) are the only Indians to have won the All England title.

**T20 WORLD CUP:** In the ICC Men's T20 Cricket World Cup, defending champions India will lock horns with New Zealand in the Summit Clash at the Narendra Modi Stadium in Ahmedabad today. The match will start at 7 PM. This will be Indian team's fourth appearance in a T20 World Cup final as they aim for a record-breaking third title. New Zealand, on the other hand, will be playing their second final as they chase their maiden trophy. Indian team led by Suryakumar Yadav reached the final beating England by seven runs in a nail-biting semifinal in Mumbai, while New Zealand, captained by Mitchell Santner defeated South Africa by nine wickets in Kolkata.